# ఆంధ్రప్రదేశ్
# సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం

సమాచార పత్రిక - 7

నవంబర్ 2011


- సంపాదకీయం
- ప్రాజెక్టు ముఖ్యాంశాలు
- నోడల్ సహాయ సంస్థల కార్యనిర్వహణ ప్రాంతం
- ప్రాజెక్టు సారాంశం
- సమాజ ఆధారిత సంస్థల బలోపేతం
- చెరువు వ్యవస్థ అభివృద్ధి
- భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం
- వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయ సేవలు
- ట్రైబల్ మరియు జండర్ ప్రణాళికలు
- నోడల్ సహాయ సంస్థల ప్రాథమిక శిక్షణ
- పి.జి.యం. పై టి.ఆర్.పి. లకు టి.ఓ.టి.










రాష్ట్ర పథక సంచాలకులు

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం

నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం విజయవంతంగా నాలుగో సంవత్సరం ముగించుకుంది. నిర్ణేశించిన 2.55 లక్షల హెక్టార్ల ఆయకట్టును అభివృద్ధి చేయుటకు కావలసినన్ని చెరువులను గుర్తించటం జరిగింది.

మరమ్మత్తులు పూర్తైన 321 చెరువుల తదుపరి పర్యవేక్షణ మరియు నిర్వహణలను చేపట్టుటకు వీలుగా సంబంధిత నీటి వినియోగదారుల సంఘులకు బాధ్యతలను అప్పగించడం జరిగింది. నోడల్ సహాయ సంస్థలను నియమించి 30-40 చెరువులను కేటాయించడం జరిగింది. నీటి వినియోగదారుల సుస్థిరతను సాధించటానికి కావలసిన శక్తిసామర్థ్యాలను పర్యవేక్షించటం మరియు కావలసిన అదనపు ఇన్‌పుట్స్‌ను నోడల్ సహాయ సంస్థలు అందించడం జరుగుతుంది. నీటివినియోగదారులు సంఘాల సుస్థిరత సాధించింది అనటానికి ప్రధాన సూచికలైన భవిష్యనిధిని (కార్పస్) పెంపొందించడం, నీటి పన్ను అంచనా మరియు వసూలు, సమానంగా నీటి పంపకం మరియు సరైన చెరువ్యవస్థ నిర్వహణలను బలోపేతం చేయడంలో నోడల్ సహాయసంస్థలు కీలక ప్రాత వహిస్తాయి.

ఈ సమాచార ప్రతి ప్రధానాంశాలు ఏమంటే రాష్ట్రమంతట సేకరించిన ఆదర్శవంతమైన విజయగాథలు. ఇవి చాలా గర్వించదగ్గ మరియు కృతజ్ఞతలు తెలియజేసేవిగా ఉన్నాయి.

## ప్రాజెక్టు ముఖ్యాంశాలు

- ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం 2156 చెరువులు 2.55 లక్షల హెక్టార్ల ఆయకట్టును ఎంపిక చేయడం జరిగింది. ఇది నిర్ధారించిన 2.50 లక్షల హెక్టార్ల కంటే 2 శాతం అదనం.
- నీటి వినియోగదారుల సంఘాల సుస్థిరత పర్యవేక్షణ కోసం, 20 జిల్లాలలో 59 నోడల్ సహాయ సంస్థలను ఎంపిక చేయడం జరిగింది.
- 2156 చెరువులకు రూ.615 కోట్ల పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది.
- 2156 చెరువులలో 104 కోట్ల రూపాయలతో నీటి వినియోగదారుల సంఘాల పనుల క్రింద చేపట్టటం జరిగింది.
- 1803 చెరువుల క్రింద 1.93 హెక్టార్ల కొరకు 318 కోట్ల రూపాయలను టెండరు పనులు చేపట్టటం జరిగింది.
- 447 చెరువులలో టింప్ ప్రకారం చెరువు పనులు పూర్తి చేసుకొని 321 చెరువులకు సంబంధించి పర్యవేక్షణ మరియు నిర్వహణ బాధ్యతలను నీటివినియోగదారుల సంఘాలకు అప్పగించడం జరిగింది.
- 2011-12 సంవత్సరానికి ప్రణాళిక బడ్జెట్ 310.74 కోట్ల రూపాయలు కేటాయించారు.

### నోడల్ సహాయ సంస్థల కార్యనిర్వహణ ప్రాంతం



# ప్రాజెక్టు సారాంశము

## ప్రారంభించిన భౌతిక పనుల వివరాలు (నవంబర్ 2011)

| నెం. | జిల్లా | ప్రాజెక్టు చెరువులు | ఆయకట్టు (హెక్టార్లలో) | పరిపాలన పరమైన అను మతులు | ప్రారంభమైన పనులు | |
|---|---|---|---|---|---|---|
| | | | | | సాగునీటి సంఘం | టెండరు |
| 1 | ఆదిలాబాద్ | 56 | 6400 | 56 | 56 | 51 |
| 2 | అనంతపూర్ | 142 | 17376 | 142 | 142 | 132 |
| 3 | చిత్తూరు | 165 | 16837 | 165 | 165 | 155 |
| 4 | తూర్పు గోదావరి | 17 | 1226 | 17 | 17 | 17 |
| 5 | కడప | 63 | 9761 | 63 | 63 | 62 |
| 6 | కరీంనగర్ | 67 | 7375 | 67 | 67 | 58 |
| 7 | ఖమ్మం | 113 | 18444 | 113 | 113 | 101 |
| 8 | కృష్ణా | 95 | 12300 | 95 | 95 | 48 |
| 9 | కర్నూలు | 44 | 5968 | 44 | 44 | 44 |
| 10 | మహబూబ్‌నగర్ | 271 | 25952 | 271 | 271 | 256 |
| 11 | మెదక్ | 232 | 22639 | 232 | 232 | 185 |
| 12 | నల్గొండ | 136 | 13390 | 136 | 136 | 108 |
| 13 | నెల్లూరు | 127 | 23421 | 127 | 127 | 116 |
| 14 | నిజామాబాద్ | 137 | 14576 | 137 | 137 | 42 |
| 15 | ప్రకాశం | 38 | 6187 | 38 | 38 | 35 |
| 16 | రంగారెడ్డి | 40 | 6265 | 40 | 40 | 40 |
| 17 | శ్రీకాకుళం | 82 | 6762 | 82 | 82 | 73 |
| 18 | విజయనగరం | 90 | 11491 | 90 | 90 | 80 |
| 19 | విశాఖపట్నం | 99 | 8402 | 99 | 99 | 71 |
| 20 | వరంగల్ | 129 | 17708 | 129 | 129 | 120 |
| 21 | పశ్చిమ గోదావరి | 13 | 2380 | 13 | 13 | 9 |
| | **మొత్తము** | **2156** | **254860** | **2156** | **2156** | **1803** |



స్వయం సమీక్ష నిర్వహించుకుంటున్న పేరంటాల నీటి వినియోగదారుల సంఘం, సాంబయ్యగూడెం, మనుగూరు మండలం, ఖమ్మం జిల్లా

## ఎపిసిబిటిఎంపి : అంశాల వారీగా నివేదిక (నవంబర్ 2011)

| అంశాలు | యూనిట్ | సంఖ్య |
|---|---|---|
| **సంస్థాగత అభివృద్ధి** | | |
| ప్రాజెక్టులోని సహాయసంస్థలు | నం | 278 |
| సహాయ సంస్థలకు కేటాయించిన చెరువులు | నం | 2156 |
| ప్రాజెక్టులో నోడల్ సహాయ సంస్థలు | నం | 59 |
| తయారు చేసిన చెరువు అభివృద్ధి మరియు యాజమాన్య ప్రణాళికలు | నం | 2139 |
| శిక్షణలు పూర్తి చేసుకున్న నీటివినియోగదారుల సంఘాలు | నం | 8868 |
| శిక్షణ పొందిన పౌరా వర్కర్లు | నం | 5097 |
| భవిష్య నిధి (కార్పస్) | రూ/లక్షల్లో | 787 |
| శ్రమదానం | రూ/లక్షల్లో | 308 |
| అనుమతి పొందిన ట్రైబల్ అభివృద్ధి ప్రణాళికలు | సా.ని.వి.సం. | 47 |
| తయారు చేసిన జండర్ ప్రణాళికలు | నం | 126 |
| నీటి సంఘానికి అప్పగించిన చెరువులు | నం. | 321 |
| **చిన్ననీటి పారుదల చెరువుల అభివృద్ధి** | | |
| పరిపాలనాపరమైన మంజూరీలు | చెరువులు | 2156 |
| సాంకేతిక మంజూరీలు | చెరువులు | 2156 |
| నీటి వినియోగదారుల సంఘం చేపట్టిన పనులు | చెరువులు | 2156 |
| ప్రారంభింపబడిన టెండరు పనులు | చెరువులు | 1803 |
| 100 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 557 |
| 75-100 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 230 |
| 50-74 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 161 |
| 25-49 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 130 |
| 01-24 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 725 |
| **భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం (పిజియమ్)** | | |
| ఎంపిక చేయబడిన చెరువులు | నం. | 315 |
| ఏర్పాటు చేయబడిన పిజియమ్ గ్రూపులు | నం. | 2276 |
| పిజియమ్ గ్రూపుల్లో సభ్యులు | మగ | 18478 |
| పిజియమ్ గ్రూపుల్లో సభ్యులు | ఆడ | 17148 |
| పిజియమ్‌లో శిక్షణ పొందిన రైతులు | నం | 6183 |
| మాడ్యుల్-1: భాగస్వామ్య నీటి పర్యవేక్షణ ఆవశ్యకత మరియు అంచనా | నం | 302 |
| మాడ్యుల్-2: భాగస్వామ్య నీటి పర్యవేక్షణ పరికరాల వాడకం | నం | 271 |
| మాడ్యుల్-3: పంట-నీరు ప్రణాళిక | నం | 114 |
| సమాచారం సేకరిస్తున్న పిహెచ్ఎమ్ వాలంటీర్లు | నం | 1355 |
| నిర్వహించిన పంట-నీరు ప్రణాళిక వర్క్‌షాపులు | చెరువులు | 111 |
| **వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవా కార్యక్రమాలు** | | |
| ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు | నం | 3194 |
| ఏర్పాటు చేసిన వర్మికంపోస్టు గుంతలు | నం | 770 |
| నిర్వహించిన కిసాన్ మేళాలు | నం | 493 |
| చేపపిల్లలు వదిలిన చెరువులు | నం | 798 |
| మార్కెటింగ్ గ్రూపులు | నం | 233 |

# సమాజ ఆధారిత సంస్థల బలోపేతం

## నీటి వినియోగదారుల సంఘానికి శక్తినిచ్చిన శ్రమదానము



ముళ్ళపొదలతో నిండిన చెరువు

హొత్రమదిన్నె, కర్నూలు జిల్లాలోని సంజామల మండలంలోని ఒక చిన్న గ్రామము ఇది జిల్లా కేంద్రము కర్నూలుకు 120 కి.మీ. దూరములో వున్నది. గ్రామజనాభా 305. ఈ గ్రామానికి పాలేరు ఆనకట్ట అనే చెరువు వుంది. దీని క్రింద 160 ఎకరాలు ఆయకట్టు వున్నది. ఈ ఆయకట్టు హొత్రమదిన్నె మరియు వసంతపురం గ్రామాల రైతులకు చెందినది.

పాలేరు ఆనకట్టను మరమ్మత్తుల కొరకు ఎంపికచేసిన తరువాత నీటి వినియోగదారుల సంఘమును చైతన్యపరచి, పటిష్టపరచడం కొరకు 'అపార్డ్' అనే స్వచ్ఛందసంస్థను నియమించడం జరిగింది. హొత్రమదిన్నె మరియు వసంతపురం గ్రామంలో గ్రామసభ మరియు పి.ఆర్.ఎ. నిర్వహించడం జరిగింది. దీని ద్వారా ఆయకట్టుదారులకు సంబంధించిన సమస్యలపై నీటి వినియోగదారుల సంఘానికి అవగాహన ఏర్పడింది. సంఘ సభ్యులను చైతన్యపరచి, వారు సక్రమముగా నెలవారీ సమావేశాలలో హాజరై ఆయకట్టుదారులకు సంబంధించిన సమస్యలపై చర్చించే విధంగా అపార్డ్ సహాయసంస్థ వారిని చైతన్యపరచింది.

అపార్డ్ సిబ్బంది, నీటి వినియోగదారుల సంఘం సభ్యులు మరియు నీటి పారుదల శాఖ అధికారులతో అనేక సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. నీటి వినియోగదారుల సంఘం చెరువు మునకడలోని కంపచెట్లను తొలగించడానికి అంగీకరించి, 10 రోజులపాటు సభ్యులందరూ పనిచేసి కంపచెట్లను తొలగించడం జరిగింది. ఇందులో భాగంగా వారు చెరువుకు నీరువచ్చు కాలువలోని కంపచెట్లను, పూడికను కూడా తీసివేయడం జరిగింది.

**నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. సూర్యనారాయణ రెడ్డి** సంతోషముతో ఈ క్రింది విధముగా పేర్కొన్నారు: "రైతులందరూ ఉత్సాహంగా పాల్గొనడం వలన మా శక్తి పెరిగినది. ప్రాజెక్టు కార్యక్రమాలు మొదలు కాక ముందు చెరువులోని నీరు కాలువలోనికి వచ్చినప్పటికి ఆయకట్టులో పొదులు పెరిగిపోవుట వలన ఆ నీటిని వినియోగించుకోలేకపోయినాము. పంటలు వేయలేకపోయాము. ప్రధానకాలువలో మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయబడినది. దీని ద్వారా నీటి యాజమాన్య పద్ధతిలో మార్పు వచ్చి గ్యాప్ ఆయకట్టు నియంత్రించబడినది. ఈ సంవత్సరము చెరువు కింది మొత్తము ఆయకట్టులో ఆరుతడి పంటలు వేసుకొన్నాము. ఈ సంవత్సరములో రెండు పంటలు వేసుకున్నాము. ఆయకట్టు బయటి రైతుల కంటే అధిక దిగుబడులను పొందినాము".

ఈ క్రింది విధంగా అభిప్రాయపడ్డాడు.

"ఆయకట్టులోని పొదలను తొలగించడం వలన పొలాలలో దోమలు నిర్మూలించబడ్డాయి. దోమకారకమైన వ్యాధులు తగ్గాయి. మా జీవితాలు అధిక ఆహారముతో తక్కువ రోగాల ద్వారా మరింత ఉత్పాదకత శక్తిని పొందగలిగాము.

మాట్లాడుతూ నీటి వినియోగదారుల సంఘ సభ్యుల నుండి రూ.14,835/- పన్ను వసూలు చేసి కార్పస్ నిధికి జమచేయడం జరిగింది అని తెలియచేశాడు.

నీటి వినియోగదారుల సంఘసభ్యులలో ఇంతటి గణనీయమైన మార్పును తీసుకొని వచ్చినందుకు నీటి వినియోగదారుల సంఘము అధ్యక్షుడు సహాయసంస్థ సిబ్బందిని మరియు ప్రాజెక్టు సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు.




సమస్య పరిష్కారానికి నీటి సంఘం చర్చ

# చెరువు అభివృద్ధి వ్యవస్థ

## చెరువు అభివృద్ధి పనుల దగ్గర పారదర్శకతగా అమలయ్యేలా చర్యలు తీసుకొన్న జిల్లా కలెక్టరు



చెరువు వద్ద పనుల ఉపకమిటి సభ్యుల సమావేశం

**మహదేవ నాయుడు** అను నేను పుంగనూరు మండలంలోని పుంగమ్మ చెరువు యొక్క పనుల ఉపకమిటి సభ్యుడను. మా చెరువుకు 171 ఎకరాల ఆయకట్టు, 432 మంది ఆయకట్టుదారులు వున్నారు. అనేక పర్యాయములు వివిధ కార్యక్రమాల క్రింద మా చెరువుకు మరమ్మత్తులు చేయబడినవి. ఈ పనులను బయటి వారి ద్వారా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడం వలన వారి యొక్క సమయం వృధా తప్ప ఉపయోగం లేదని రైతులు భావించేవారు చేపట్టబడే పనులు, వాటి యొక్క నాణ్యత మరియు ఖర్చు పెట్టిన నిధులను గూర్చి పట్టించుకొనేవారు కాదు.

అయితే ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకము ద్వారా చెరువుకు చేపట్టబడుచున్న అభివృద్ధి కార్యక్రమాలలో మేము అందరము ఉత్సాహంగా పాల్గొంటున్నాము. నేను, పనుల ఉపకమిటీ సభ్యుడుగా ఎంపిక కాబడ్డాను. 'ధాన్ ఫౌండేషన్' సహాయ సంస్థ సిబ్బంది మాకు అనేక అంశాలపై శిక్షణాకార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రాజెక్టుపై మాకు మంచి అవగాహన కల్పించారు. చేపట్టబడు పనులు వాటిని చేపట్టు విధానము మరియు లెక్కల నిర్వహణపై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు.

పనులు చేపట్టినపుడు అక్కడ ఏర్పాటు చేయబడిన సామాజిక తనిఖీ బోర్డును ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలతో ప్రజల సమాచారనిమిత్తం ఏర్పాటు చేయడం నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. అన్ని వివరాలను అందులో పొందుపరచడం జరిగింది. పనులు చేపట్టబడుతున్న అన్ని స్థలాలలో ఈ విధమైన బోర్డులను ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టరుగారు ఆదేశించారని 'ధాన్ ఫౌండేషన్' సహాయసంస్థ తెలియచేసింది.

రైతులమైన మాకు ఈ విధమైన ఆలోచన చాలా బాగా నచ్చింది. ఇది ప్రజల అంచనాలతో తెలుగు భాషలో వుంది. అందరికీ అర్ధమవుతున్నది. దీనివలన ప్రస్తుతం రైతులు చేయవలసిన పని ఎంత, ఎంతపని చేయబడినది అనే విషయాన్ని సులభంగా తెలుసుకొంటున్నారు.

నీటి వినియోగదారుల సంఘం పనుల ఉపకమిటి సభ్యుడిగా నేను ఈ బోర్డు ఏర్పాటు చేయుటలో నా వంతు సహాయమందించాను.



సామాజిక తనిఖీ బోర్డును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

*తరువాత జిల్లా కలెక్టర్ గారు మా చెరువు క్రింద ఏర్పాటు చేసిన ప్రదర్శనా బోర్డులను సందర్శించడం జరిగింది. ఈ విధమైన ప్రదర్శనా బోర్డుల ఏర్పాటుకు ప్రాజెక్టు మరియు జిల్లా కలెక్టరు గారు ప్రాధాన్యత ఇచ్చినందుకు వారిని గ్రామస్థులు అభినందించారు.*

# భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం

## జల సంరక్షణ - జల పంపిణి

అరవై రెండు సంవత్సరాల వయస్సుగల శ్రీ నాయుడు పెంచల రెడ్డి, నెల్లూరుజిల్లా, మర్రిపాడు మండలంలోని యాపిలిగుండ గ్రామనివాసి. ఈ గ్రామములో 58.7 హెక్టార్ల ఆయకట్టుగల వర్షాధార చెరువు వుంది. వరి ప్రధాన పంట. నీటి ఎద్దడి ఉన్నరోజులలో ఈ చెరువులోని నీరు మొత్తం ఆయకట్టుకు సరిపడదు. ఈ పరిస్థితిని అధిగమించుటకు, 2001వ సంవత్సరములో శ్రీ నాయుడు 60 మీటర్ల లోతుకు బోరువేసుకొని 8 ఎకరాల పొలంలో వరి మరియు చెరకు పండిస్తున్నాడు.

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకంలో భాగంగా, భాగస్వామ్య భూగర్భజల యాజమాన్య కార్యక్రమాల అమలుకు ఈ చెరువు ఎంపికైంది. ఇందులో భాగంగా భూగర్భజల శాఖ వారు ఐదు బోర్లను పరిశీలన బోర్లుగా ఎంపిక చేశారు.



భూగర్భజల నీటి మట్టాలు కొలుస్తున్న రైతు

భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం కార్యక్రమంలో భాగంగా, పరిశీలన బోరుబావుల రైతులు మరియు పారావర్కర్లకు 2009 సంవత్సరములో భూగర్భజల అంచనా, నీటి పర్యవేక్షణ పరికరాల వాడకం భూగర్భజల నీటి మట్టాల కొలతలు, నీటి పరిమాణం మరియు పంట-నీరు ప్రణాళిక మొదలైన అంశాలలో ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ శిక్షణలు ఇచ్చారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన బోర్ల నుండి నీటి కొలతలు తీసుకునేందుకు వీలుగా 100 లీటర్ల డ్రమ్ము, స్టాప్‌వాచ్, నీటిమట్టాలను కొలిచే పరికరాలను నీటి వినియోగదారుల సంఘం ద్వార పరిశీలన బోర్ల రైతులకు భూగర్భజల శాఖవారు అందించారు. భూగర్భజల నీటి మట్టాలలోని హెచ్చుతగ్గులకు, వర్షపాతంతో గల సంబంధాన్ని అర్థం చేసుకునేందుకు వీలుగా వర్షపాత నమోదు కేంద్రాన్ని ఈ గ్రామంలోనే ఏర్పాటు చేశారు.

వర్షపాతం మరియు నీటికొలతల ఆవశ్యకతను గుర్తించిన పరిశీలన బోరుబావుల రైతులు భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యంలోని అంశాలను ఆకళింపు చేసుకొని, అక్టోబరు 2009 నుంచి నిలకడనీటి మట్టము, పంపింగ్ నీటిమట్టము మరియు 3 గంటలు బోరు ఆడిన తరువాత నీటి పరిమాణాన్ని, పారావర్కరు సహాయంతో క్రమం తప్పకుండ కొలుస్తున్నారు.

"నాబోరులో నిలకడ నీటి మట్టము 2.34 నుండి 6.30 మీటర్లు మరియు పంపింగ్ నీటి మట్టము 8.37 నుంచి 11.36 మీటర్ల మధ్యలో ఉంటూ ఉంది. మరియు 100 లీటర్ల డ్రమ్ము దాదాపు 10 సెకండ్లలో నిండుతుంది" అని శ్రీ నాయుడు పెంచలరెడ్డి చెప్పారు.

*"బోరు నీటి పరిమాణం, మార్పుపట్టిక ఆధారంగా, రోజుకు 6 గంటల పంపింగ్ జరిగితే, రోజుకు 0.216 హెక్టారు మీటర్ల భూగర్భజలాలు తోడుతున్నామని తెలిసింది. సరాసరి నా బోరు 100 నుంచి 120 రోజులు ఆడిస్తాను. బోరును 100 రోజులు సరాసరి రోజుకు ఆరు గంటలపాటు ఆడిస్తాను అనుకుంటే నా బోరులోని నీరు 36 హెక్టార్ల ఆరుతడి పంటలకు సరిపడుతుందని తెలుస్తున్నది".*

*"నా బోరులో మిగులు నీరు ఉన్నందువలన, నా చుట్టు ప్రక్కల గల*

అవసరమైన రైతుల పంటలకు కావలసిన నీటిని పంచుటకు సంసిద్ధంగా ఉన్నాను."

"నా బోరులో ఉన్న, ఈ మిగులు నీటిని ప్రక్కన ఉన్న రైతులకు వృధా లేకుండా సరఫరా చేసి, బీడుభూములను పంట భూములుగా మార్చుటకు వీలుగా కొంత పైపులైను కావలసియున్నది".

భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యంలో భాగంగా భూగర్భజలాలపై అవగాహన కల్పించినందుకు, ఈ ప్రాజెక్టుకు శ్రీ నాయుడు పెంచలరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎక్కువ నీటి వనరులు కలిగిన బోర్ల ద్వారా నీటి పంపకం, సాంఘిక సమానత్వం మరియు ఉత్పాదకత పెంపుదలకు భవిష్యత్తులో మంచి దోహదకారి అవుతుంది.



పిజియమ్ కార్యక్రమాలపై శిక్షణ

# వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయ సేవలు

## మేలుజాతి పశుగ్రాసం సాగుతో - పాడి అభివృద్ధి

విశాఖ జిల్లా, నక్కపల్లి మండలంలోని ఉద్దండపురం, జాతీయ రహదారి చెంతన, జిల్లా కేంద్రానికి 110 కి.మీ.ల దూరంలో ఉన్న కుగ్రామం. పూర్తిగా వర్షాధారం వలన, తరచూ వ్యవసాయపంటల నష్టంతో ప్రజలు ఇబ్బంది పడటం వలన, ఇతర జీవనోపాధి మార్గాలవైపు దృష్టి మరల్చడానికి, సరైన అవగాహన లేక కునారిల్లుతున్న పరిస్థితుల్లో, ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య సంస్థ ద్వారా ఎంపిక చేయబడిన ఎస్.పి.డి.యస్. అను స్వచ్ఛందసంస్థ, ఆ గ్రామస్థులకు, ఈ ప్రాజెక్టు లక్ష్యాలపై అవగాహన కల్పించుతూ, ఎన్నో సమావేశాలు, ప్రయత్నాల పరంగా, ఆ గ్రామస్తులు, వ్యవసాయేతర రంగమైన పాడి పరిశ్రమను, అనువుగా గుర్తించినా, అనువైన వాతావరణం, పశుగ్రాస సాగు అవకాశాలు లేక, వెనక్కి తగ్గారు.



జిల్లా ప్రాజెక్ట్ సిబ్బంది పశుగ్రాస క్షేత్ర సందర్శన

వెంటనే, ఈ స్వచ్ఛందసంస్థ, సంబంధిత పశు సంవర్ధకశాఖ సహకారంతో, పాడిపశువుల పెంపకం, యాజమాన్య పద్ధతులు నీటి ఎద్దడిలో పశుగ్రామ సాగు, మొదలగు విషయాలపై తగు శిక్షణాకార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని, ముందుకు వచ్చి, ఒక పశుగ్రాస విత్తన అభివృద్ధి క్షేత్రాన్ని మంజూరుకై ఏర్పాట్లు చేసింది.

శ్రీ కోమర్తి రమణ అనే గ్రామస్తుడు, పాడిపశువుల పెంపకముకై ముందుకు వచ్చి, తనకు ఉన్న బోరుబావి నీటితో, పశుగ్రాస ప్రదర్శన, విత్తన అభివృద్ధి క్షేత్రం ఏర్పాటు చేయుటకు ఉత్సాహం చూపగా, వెంటనే పశుసంవర్ధకశాఖ సహకారంతో, అతని 0.5 ఎకరం పొలంలో, కో-3 అను పశుగ్రాస మొక్కలు సరఫరా చేయించి, ఈ ప్రాజెక్టు లక్ష్యాలైన పశుగ్రాస ప్రదర్శన, విత్తన అభివృద్ధి క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

జిల్లా ప్రాజెక్టు యూనిట్, సంబంధిత పశువైద్యాధికారి, స్వచ్ఛందసంస్థ వ్యవసాయ సహాయకులు, మొదలగు సిబ్బంది, క్రమబద్ధంగా పశుగ్రాస క్షేత్ర అభివృద్ధికై, తగు సూచనలు ఇచ్చి, పర్యవేక్షించి కావలసిన వనరులు ఏర్పాటు చేస్తూ, మిగతా సమయంలో ఆ గ్రామస్థులకు, పాడిపరిశ్రమ, పశుగ్రాససాగు, మేలుజాతి పశుగ్రాసాల ద్వారా పాడి అభివృద్ధి, మొదలగు విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించి, ఈ పశుగ్రాస సాగును చూపించి, పశుగ్రాస ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది.

ఈ కో-3 పశుగ్రాస క్షేత్రం ద్వారా, మొదటి కోత, 60 రోజులకు రాగా, ప్రతి 40 రోజులకు ఒకసారి కోత చొప్పున మొత్తం 0.5 ఎకరం పశుగ్రాస క్షేత్రంలో, 2.5 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం, మొదటి 4 కోతలకు ఉత్పత్తి అయినది. శ్రీ రమణ, ఈ పశుగ్రాసాన్ని తన దేశవాళీ పశువులకు మేపి, రోజూ పాల ఉత్పత్తిలో అధిక దిగుబడిని గమనించి, ఈ ప్రాజెక్టు సిబ్బంది సలహాతో, బ్యాంక్ ద్వారా రూ. 50,000 లు ఋణం పొంది, తన స్వంత పెట్టుబడి, రూ. 10,000/-లు కూడా కలిపి మొత్తం రూ. 60,000లతో, ఒక ముర్రా సంకరజాతి గేదె, హెచ్, ఎఫ్ సంకరజాతి ఆవులను కొని, స్వచ్ఛందసంస్థ, ఈ ప్రాజెక్టు మరియు పశువైద్య సంస్థ సేవలు, సలహాలతో, ఈ పాడి కేంద్రాన్ని అభివృద్ధి పరిచి, తను ఏర్పాటు చేసిన మేలుజాతి పశుగ్రాస క్షేత్ర వినియోగం ద్వారా, ఖచ్చితమైన అధిక దిగుబడిని సాధించి తన 0.5 ఎకరములు పశుగ్రాస ప్రదర్శన మరియు విత్తన అభివృద్ధి క్షేత్రాన్ని 1.50 ఎకరాల పొలానికి విస్తరించడం జరిగింది.

ఈ పాడిక్షేత్ర రైతు మొదటి 6 నెలలు పాల దిగుబడి ద్వారా, మొత్తం రూ. 71,820/-లు ఆర్జించి, బ్యాంక్ ఋణంగా రూ. 27,000/-లను వెంటనే చెల్లించి, మిగిలిన ఆదాయంతో, మరియొక హొల్స్టీన్ ఫ్రీసియన్ సంకరజాతి ఆవుని కొనడం జరిగింది. ప్రస్తుం ఆ రైతు, 3 పాడిపశువుల ద్వారా నెలకు రూ. 16,110/- లు, ఆదాయంగా పొందుతూ, ఆ పాడిపశువుల బ్యాంక్ అప్పుని మొత్తంను తీర్చివేసి లాభాల బాటలో ఈ పాడి పరిశ్రమను నడుపుతున్నాడు. తన ఈనాటి ఈ స్థితికి, సంబంధిత ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య సంస్థ, స్వచ్ఛందసంస్థ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మొదలగు వారు కారణమని గర్వంగా ప్రకటిస్తున్నాడు.

ఈ విజయగాథ అతని మాటలలోనే...

ఈ ప్రాజెక్టు రాకముందు, జీవితం దుర్భరంగా, నిత్యదారిద్ర్యంతో చాలాసార్లు ప్రతి ఏటా వ్యవసాయంలో నష్టాలతో, భారంగా, అప్పులతో గడిచేది. ముఖ్యంగా ఉన్న పాడిపశువుల పాల ఉత్పత్తి చాలా తక్కువగా ఉండి, ఉత్పత్తి అయిన పాలు, రోజూ అవసరాలకు బొటాబొటిగా సరిపోతూ, నిత్యం దారిద్ర్యం తాండవిస్తుండేది. అలాంటి పరిస్థితుల్లో, ఈ ప్రాజెక్టు ముందుకు వచ్చి, మంచి పాడిపశువుల అభివృద్ధికి దోహదం చేసి, మంచి యాజమాన్య పద్ధతులు, మేలుజాతి పశుగ్రాస క్షేత్రము మంజూరు చేసి అవగాహన కల్పించి లాభసాటి పాడి ఉత్పత్తి మొదలగు అంశాలలో మమ్మల్ని తీర్చిదిద్ది, నష్టాలు, అప్పులు ఉన్న మమ్ములను, లాభాల బాటకు తీసుకువచ్చి నన్ను, మా గ్రామప్రజలను చైతన్యపరచిన ఈ ప్రాజెక్టు సిబ్బంది అందరికీ ఎంతో కృతజ్ఞతలు. ఈ మా విజయం, వీరి యొక్క కృషి, వీరు కల్పించిన చైతన్యం వలన సాకారమైంది. అందుకు ఎంతో ఋణపడి ఉన్నాను.

ఈ గ్రామస్తుడైన శ్రీ రమణ, లాభసాటి పాడిపరిశ్రమ ద్వార సాధించిన విజయాన్ని చూసి మరికొంతమంది గ్రామస్తులు ఆ దిశగా ప్రయత్నాలు చేసి, వ్యవసాయానికి మరొక జీవనోపాధి మార్గంగా పాడిపరిశ్రమను చేపట్టి మరొకరికి మార్గదర్శకంగా నిలిచారు.

# సామూహిక మార్కెటింగ్ విజయం

## వాణిజ్య దృక్పథం కల నీటి సంఘ అధ్యక్షుడు : చేపల నుండి అధిక రాబడి



విజయనగరం జిల్లా లోని బాడుగ మండలంలో గల కోడూరు గ్రామంలో బోడినాయుడు చెరువు కలదు. 80 శాతం గ్రామ స్థులు వ్యవసాయం, ఇతర అనుబంధ పరిశ్రమలపై ఆధారపడి జీవించుచున్నారు. వరి మరియు పప్పుధాన్యాలు చెరువు క్రింద పండే ముఖ్యమైన పంటలు. చెరువు క్రింద ఉండే 226 మంది ఆయకట్టుదారులలో ఎక్కువమంది చిన్న, సన్నకారులు రైతులే.

చెరువు క్రింద 42 హె. నీటిపారుదల విస్తీర్ణము మరియు చెరువులో 10 హె. ఎఫెక్టివ్ నీటి విస్తీర్ణత కలదు. ఆ గ్రామంలో ఎలాంటి మత్స్య సహకార సంఘం లేదు.

ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీ బోడినాయుడి చెరువులో చేపపిల్లలు వదలి పెరిగిన తరువాత చేపలు పట్టించి అమ్మగా వచ్చిన ఆదాయంతో గ్రామ అభివృద్ధి పనులు చేసుకొనేవారు. చెరువు చేపల పంట నుండి వచ్చే ఆదాయం నీటి సంఘానికి ఎప్పుడు కూడా వచ్చేది కాదు. నీటి సంఘానికి ఉన్న వివిధ రకాల ఆదాయవనరుల గురించి తెలిసికొని బోడినాయుడు చెరువు సమాజ ఆధారిత భాగస్వామ్య సంస్థ చేత అభివృద్ధి గురించి ఎంపిక చేయబడగానే నీటి సంఘం దాని యొక్క ఆదాయవనరులను వినియోగించుకొనుటకు శ్రద్ధ వహించింది. జిల్లా ప్రాజెక్టు యూనిట్ ద్వారా కలుగజేసిన చైతన్యం నీటి సంఘ అధ్యక్షులైన లచబత్తుల సూర్యనారాయణను చేపల నుండి వారియొక్క కార్యస్ఫందును పెంచు కొనుటకు పురి కొల్పింది. ఉత్పత్తి పెంపుదల శిక్షణల ద్వారా బాపూజీ మహిళా ఆర్గనైజేషన్ సహాయ సంస్థ కలుగజేసిన విజ్ఞానంతో చేపల పెంపకం చేపట్టవలెనని నీటి సంఘం నిర్ణయానికి వచ్చింది.

చెరువులో చేపల పెంపకం చేపట్టవలెనని రైతులను, గ్రామపంచాయతీని ఒప్పించడంలో నీటి సంఘ అధ్యక్షులు కీలకపాత్ర పోషించినారు. మొదటిసారి 2008-09 సంవత్సరంలో చెరువలో చేపపిల్లలను నీటిసంఘం ద్వారా వదలి చేపల పెంపకము చేపట్టినారు. 2009-10 సం॥లో చేపలను పట్టించి నీటి సంఘం ద్వారానే స్వతహాగా మార్కెటింగ్ చేసి రూ. 15 లక్షల ఆదాయం గడించినారు.

సమాజ ఆధారిత చెరువు భాగస్వామ్య సంస్థ ప్రమేయం లేకుండానే, రైతువర్గాన్ని కూడ గట్టి చేపల పెంపకం వారంతటవారే చేపట్టి నీటి సంఘానికి అధిక లాభం సంపాదించి పెట్టి ఆర్థికంగా బలోపేతం చేసిన నీటి సంఘం అధ్యక్షులు లచబత్తుల సూర్యనారాయణ ఇతర నీటి సంఘాలకు ఆదర్శవంతుడు మరియు తగిన పురస్కారానికి యోగ్యుడు.



చేపల సంఘ సభ్యులు - చేపల మార్కెటింగ్

# అమలవుతున్న ట్రైబల్ మరియు జండర్ ప్రణాళికలు

**ట్రైబల్ అభివృద్ధి ప్రణాళికలు:** ట్రైబల్ రైతులను చెరువు యాజమాన్యంలో సాధికారత సాధించటానికి మరియు వారి ఆదాయాన్ని పెంపొందించటానికి జీవనోపాధుల ఆధారిత నిధిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం క్రింద 10 జిల్లాలను గుర్తించి 77 ట్రైబల్ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగింది. వాటిలో 47 ట్రైబల్ అభివృద్ధి ప్రణాళికలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక ట్రైబల్ అభివృద్ధి కమిటి జీవనోపాదుల నిధి క్రింద రూ.50,000/- పొందటానికి అర్హత ఉన్నది. ట్రైబల్ అభివృద్ధి కమిటీలు చెరువు యాజమాన్యంపై శిక్షణలు తీసుకొని కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలో నిర్వహించిన వ్యవసాయ ప్రదర్శన పద్ధతులపై క్షేత్ర పర్యటనకు వెళ్లటం జరిగింది.



ట్రైబల్ అభివృద్ధి కమిటీ సభ్యులకు పవర్‌స్ప్రేయర్లు అందిస్తున్న డి.పి.ఓ. నిజామాబాద్




శిక్షణ తీసుకుంటున్న మహిళా సి.ఐ.జిలు

**మహిళా అభివృద్ధి ప్రణాళికలు:** ఈ కార్యక్రమం క్రింద మహిళా ఆయకట్టుదారుల సాధికారతకు వ్యవసాయ ఆధారిత జీవనోపాదుల సహాయసేవల కార్యక్రమాల క్రింద జీవనోపాధుల నిధిని అందించటం జరుగుతుంది. ఈ కార్యక్రమం క్రింద 16 జిల్లాలను ఎంపిక చేసి మహిళా ఆయకట్టుదారులలో 353 సి.ఐ.జి.లను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సి.ఐ.జిలలో 126 ఆదాయ అభివృద్ధి ప్రణాళజకలను తయారుచేసి అనుమతుల కొరకు ప్రాజెక్టు యాజమాన్య యూనిట్‌కు పంపించటం జరిగింది. ఏర్పాటు చేసిన అన్ని సి.ఐ.జి.లు జండర్ అంశాలపై చెరు వ్యవస్థ అభివృద్ధి మరియు వ్యవసాయ జీవనోపాదుల సహాయసేవలు కార్యక్రమాలపై శిక్షణలు తీసుకోవటం జరిగింది. ప్రతి మహిళా సి.ఐ.జి జీవనోపాధుల నిధి క్రింద రూ.50,000/- పొందటానికి అర్హులు.

## నోడల్ సహాయ సంస్థల ప్రాథమిక శిక్షణ

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం నీటి వినియోగదారుల సంఘములను సుస్థిర పర్యవేక్షణ చేయుటకు 15 నెలల కాల పరిమితికి సెప్టెంబర్, 2011 నుండి డిసెంబర్ 2012 వరకు 59 నోడల్ సహాయ సంస్థలను ఎంపిక చేయడం జరిగినది. ప్రతి నోడల్ సహాయ సంస్థకు 5గురు వృత్తిపరమైన సిబ్బంది ఉంటారు.

1. కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ స్పెషలిస్టు మరియు టీమ్‌లీడరు
2. సివిల్ ఇంజనీరు
3. అగ్రి బిజినెస్ స్పెషలిస్టు
4. కమ్యూనిటీ ఆర్గనైజర్ – ఇనిస్టిట్యూషనల్ డెవలప్‌మెంట్
5. కమ్యూనిటీ ఆర్గనైజర్ – వ్యవసాయ జీవనోపాదుల సహాయక సేవలు.

నీటి వినియోగదారు సంఘములను వ్యవస్థాగతంగా, సాంకేతిక పరంగా మరియు ఆర్థిక పరమైన సుస్థిరతను తీసుకురావడం, ప్రత్యేకించి నీటిపన్ను వసూలు చేయడంలో పర్యవేక్షణ, కార్పస్ ఫండ్ పెంపొందించడం ద్వారా మరియు నీటి వినియోగదారుల సంఘం నిర్వహణ, పునరుద్ధరించబడిన చెరువుల పర్యవేక్షణ మరియు నిర్వహణ, ఉత్పాదకత పెంపుదల మరియు సక్రమ నీటి వినియోగం ద్వారా నీటి వినియోగదారుల సంఘములలో వ్యవస్థాగత సుస్థిరతను తప్పనిసరిగా తీసుకురావడమే నోడల్ సహాయ సంస్థల ప్రధాన విధి. ప్రాంతీయ కేంద్రాలలో 275 నోడల్ సహాయ సంస్థల సిబ్బందికి ప్రాథమిక శిక్షణను ఆరుబ్యాచ్‌లుగా ఇవ్వడం జరిగింది. శిక్షణా సమయంలో ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్ నిపుణులు మరియు జిల్లా ప్రాజెక్టు యూనిట్ సిబ్బంది ప్రాజెక్టులోని ప్రతి అంశమును లోతుగా చర్చించడం జరిగింది. నోడల్ సహాయ సంస్థల సిబ్బంది యొక్క విధులు మరియు బాధ్యతలను నాలుగు గ్రూపులుగా ఏర్పడి చర్చించడం జరిగినది. శిక్షణా



యన్.యస్.ఒ. సిబ్బందికి ప్రాథమిక శిక్షణా కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్నవారు పనుల ప్రణాళికను తయారు చేయడం, వివిధ కార్యక్రమాలను విజయవతంగా పూర్తి చేయుటకు గాను కాలక్రమంగా పూర్తి చేసిన పని నివేధికను తయారు చేయడం అనే అంశాలను నేర్చుకొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీమ్ వర్క్‌తోసహా, భాగస్వామ్య శిక్షణా పద్ధతులను పాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఎక్కువ మంది శిక్షణ ఇచ్చిన అంశములపై మిక్కిలి సంతృప్తిని వ్యక్తపరిచారు. అదేవిధంగా సబ్జెక్టుకు సంబంధించిన అంశములపై శిక్షణా కార్యక్రమాలు జరపవలసి ఉంది. నోడల్ సహాయ సంస్థలకు ఇచ్చిన అంశముల మీద మరియు సిబ్బందిని పటిష్టత పరచడంలో సమాన అవగాహనన కొరకు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు మరియు సహాయ ప్రాజెక్టు డైరెక్టర్లు నోడల్ సహాయ సంస్థల సిబ్బందితో పాటు శిక్షణలో పాల్గొనడం జరిగింది.

## పి.జి.యం. పై టి.ఆర్.పి. లకు ప్రాథమిక శిక్షణ



చెక్కవారిపల్లి గ్రామంలోని రైతులతో చర్చిస్తున్న టి.ఆర్.పి.లు

అనంతపురం జిల్లా, కదిరిలోని మైరాడ సంస్థలో భూగర్భజల యాజమాన్య కార్యక్రమాలను చెరువు స్థాయిలో నిర్వహించుటకు ఎంపిక చేయబడిన 12 మంది సిబ్బందికి 3 రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రాజెక్టు లక్ష్యాలు మరియు సక్రమ నీటి యాజమాన్య ఆచరణలో భాగస్వామ్య భూగర్భజలాల యాజమాన్య పాత్ర గురించి అవగాహన కల్పించడం జరిగినది.

ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ దిగువ చెక్కవారిపల్లి గ్రామం సందర్శించడం మరియు భాగస్వామ్య భూగర్భ జల నిర్వహణా అంశములపై రైతులతో చర్చించడం జరిగినది. ట్రైనింగ్ సిబ్బంది రైతులు పిహెచ్‌యమ్ పరికరాలను ఏ విధంగా ఉపయోగిస్తున్నారో, విషయాలను సేకరించడం మరియు పంట–నీరు ప్రణాళికక తయారుచేసి వచ్చిన ఫలితాలను ఏ విధంగా అనుసరిస్తున్నారో మొదలగు అంశములను పరిశీలించడం జరిగినది.

**8వ ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు అమలు సహాయ మిషన్ నవంబర్, 2011 మూడో వారంలో ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకములు సందర్శించబోతున్నారు.**


రాష్ట్ర పథక సంచాలకులు

**ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం**

నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

మూడవ అంతస్తు, జలసౌధ, ఎర్రమంజిల్, హైదరాబాద్ – 500 082

Website: www.apmitanks.in Email: pmu@apmitanks.in